


బాలల
ఫిబ్రవరి 2017
బొమ్మరిల్లు
రూ. 20/-
శ్రీమతి రావినూతల సువర్నాకన్నన్‌గారి
అద్భుత సీరియల్
విచిత్ర మహల్



# భక్తి

- ప్రతాప్ వెంకట సుబ్బారాయుడు, సికింద్రాబాదు.

శివానందపురంలో శివశాస్త్రి అనే బీద బ్రాహ్మణుడు ఉండేవాడు. అతడు చాలా పేదవాడైనప్పటికి శివుడంటే చాలా ఇష్టం. శివాలయాలకు వెళ్ళేవాడు, అవి మూసేసిన సమయంలో తన ఇంట్లోని శివలింగం ముందు కూర్చుని శివుని స్తోత్రాలు, పాటలతో పొద్దుపుచ్చేవాడు.

అతని భక్తిని శ్రద్ధగా గమనించిన పార్వతీదేవి కైలాసంలో వెండికొండపై తన పక్కనే కూర్చుని వున్న భర్తతో 'నాథా! పాపం ఆ బీద బ్రాహ్మణుడు కూర్చున్న నుంచున్న మీ గురించే తపిస్తుంటాడు, నిద్రలో కూడా మీ కలవరింతలే, అలాంటిది అతను అంత బీదగా, భుక్తికి లేకుండా ఉండడం సమంజసమే నంటారా? మిమ్మల్ని బోళా శంకురుడంటారే! మరి అతన్ని ఉద్ధరించవచ్చు కదా! ఇంతటి రజత పర్వతం నుంచి కొద్దిగా వెండిని వేరు చేసి అతనికిస్తే అమ్ముకుని పొట్ట పోసుకుంటాడు ఏమంటారు?" అంది.

"పార్వతీ, నాకు మాత్రం అలా చేయాలని ఉండదా? కానీ వాళ్ళు తమభక్తితో నన్ను కట్టిపడేస్తారు. ధనం లౌకికమైనది. పరమార్థిక చింత ఉన్న వారికి ధనం పట్ల వ్యామోహం ఉండదు అన్నది నీకు మాత్రం తెలియదా?" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

"మీరెప్పుడూ ఇంతే, కల్ల బొల్లి కబుర్లు చెప్పి విషయం మరుగున పడేట్టు చేస్తారు. అయినా మీ ఇల్లాలుగా నేనే

అతనికి ఇదిగో ఈ వెండి ఇటుక తీసుకువెళ్ళి ఇచ్చి, అతన్ని ధనవంతుణ్ణి చేసి, దేనికి లోటు లేకుండా చేస్తాను." అని భూలోకానికి వచ్చి ఆ బీద బ్రాహ్మణుడి ఇంటిలో ఆ వెండి ఇటుక జారవిడిచింది.

ఆ తర్వాత కొంత కాలానికి హైమా, నువ్వు శివశాస్త్రి మీద జాలితో ఇచ్చిన వెండి ఇటుక ఏం చేశాడో చూడు అని చూపించాడు. ఆ ఇటుకతో కంసాలిని బతిమాలుకొని, శివుని మందిరం తయారు చేయించుకుని, అందులో శివలింగ వుంచి పూజలు చేస్తూ పొంగిపోయాడు.

"హతోస్మి" అనుకున్న పార్వతితో - చూడు గౌరి ఆకలి దప్పులు కేవలం దేహానికి ఆత్మ నాలో తాదాత్యం చెందుతూ పరవశించి పోతుంటుంది. అతను త్వరలో భూలోకాన్ని విడిచి కైలాసానికి నా సమక్షానికి చేరుకుంటాడు."

## రక్తం ఎలా గడ్డ కడుతుంది?

శరీరంలో ఏభాగానికైనా గాయమైనప్పుడు రక్తం వస్తుంది. అయితే కొంచెం సేపటికే రక్తం గడ్డకట్టి, రక్తం స్రవించడం ఆగిపోతుంది. రక్తంలో ద్రవపదార్థంలాంటి ప్లాస్మా కాకుండా ఎర్రరక్తకణాలు, తెల్లరక్తకణాలు, ప్లేట్‌లేట్స్ అనే మూడు రకాల కణాలు కూడా ఉంటాయి.

రక్తం గడ్డకట్టడానికి ఈ ప్లేట్‌లెట్సే కారణం. గాయం తగిలినప్పుడు ప్లేట్‌లెట్స్ గాయం చుట్టూ చేరి రక్తంలోని ప్లాస్మానుంచి త్రాంబో ప్లాస్టిన్ అనే పదార్థాన్ని తయారు చేస్తాయి. ఈ పదార్థం రక్తంలోని కాల్షియం. ప్రోత్రాండిన్‌లతో కలుస్తుంది. ఇవి ఫైబ్రొనోజిన్ అని రక్తంలో ఉండే ఒక ప్రోటీన్‌తో ప్రతిక్రియ జరుపుతాయి. దాంతో ఫైబ్రిన్ దారాలు ఒక దానితో ఒకటి పెనవేసుకునిపోయి రక్తాన్ని బయటకుపోనివ్వకుండా ఒక విధమైన అడ్డుకట్టలాగ నిలుస్తాయి.

దాంతో ఫైబ్రెన్ దారాలు గట్టిగా అతుక్కుపోతాయి. ఈ కణాల పై పొర చనిపోతుంది. దెబ్బతిన్న కణాల స్థానంలో కొత్త కణాలు వచ్చాక పైన ఏర్పడిన పొర ఊడిపోతుంది. ప్లేట్‌లెట్స్ నుండి సిరోటినిన్ అనే హార్మోను ఉత్పత్తి అవుతుంది. ఇది రక్తాన్ని సంకోచింపజేస్తుంది. దాంతో రక్తప్రవాహం ఆగిపోతుంది.